

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade

ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

22 to 28 మే 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 16 | పేజీలు : 8




## ఏయూతో వల్లూరి టెక్నాలజీస్ ఎంఓయూ

**సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా ఒప్పందం**

**గాలి నాణ్యత, కాలుష్యంపై పరిశోధనలు**

**జరపనున్న రెండు సంస్థలు**



ఏయూ న్యూస్, మే : ఆంధ్ర విశ్వవిద్యాలయంతో బెంగళూరుకు చెందిన వల్లూరి టెక్నాలజీస్ ఏక్సలరేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. మే 27 ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ వల్లూరి టెక్నాలజీస్ సిఎండి వల్లూరి వెంకటేష్‌లు సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందలో భాగంగా రెండు సంస్థలు సంయుక్తంగా గాలి నాణ్యత, కాలుష్య నియంత్రణ తదితర అంశాలపై పనిచేస్తారు. దీనిలో సాంకేతిక పరమైన సహాయాన్ని వల్లూరి టెక్నాలజీస్ అందించగా, పరిశోధన సంబంధమైన తోడ్పాటును ఏయూ అందించనుంది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ-ఆరోగ్య సంబంధమైన కోర్సులను నిర్వహించే ఆలోచన ఉందన్నారు. ఈ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత ఏయూ

మిగతా 2వ పేజీలో

## ఉత్సాహంగా... ఉల్లాసంగా..!

**ఘనంగా విదేశీ విద్యార్థుల ఫేర్‌వెల్**

**ఉన్నత శిఖరాలు అధిరోహించండి**

**ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**




వార్త 3వ పేజీలో

## ఏయూను సందర్శించిన ఉర్దూ అకాడమీ ఛైర్మన్

**ఉర్దూ పీజీ, డిప్లమో కోర్సులు నిర్వహించాలని సూచన**

**సానుకూలాగా స్పందించిన ఏయూ అధికారులు**



వార్త 2వ పేజీలో

## ఆంధ్రా యూనివర్సిటీలో ఖాళీ స్థలాల ప్రక్షాళన




- 40 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఏయూ భూమి
- ఆక్రమణలకు గురవుతున్న ఏయూ భూములు
- ఆకతాయిలకు, ట్రాన్స్‌జెండర్లకు నిలయంగా మారిన వైనం
- దాతల సహాయంతో 8 రోజుల్లో 6 జేసీబీ యంత్రాలతో 72 ఎకరాల అభివృద్ధి
- నియంత్రణలోకి వచ్చిన రూ.3,500 కోట్ల భూమి

వార్త 4వ పేజీలో

# ఇంక్యుబేషన్ సెంటర్ పనుల ప్రగతి పరిశీలన



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంజ నీరింగ్ కళాశాలలో నూతనంగా నిర్మి స్తున్న ఇంక్యుబేషన్ సెంటర్ పనుల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మే 23న ఉదయం పరిశీ లించారు. భవన నిర్మాణం పూర్తయి తుదిమెరు గులు దిద్దుకుంటోంది. ప్రస్తుతం ఎలివేషన్, పెయింట్ పనులను నిర్వహిస్తున్నారు. వీటిని ప్రత్యక్షంగా పరిశీలించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. వీసీ వెంట ఆర్కిటెక్ భీమేష్, ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన రెక్టార్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాల యంలో జరుగు తున్న పలు అభివృద్ధి కార్యక్ర మాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత బుధ వారం పరిశీలించారు. ఏయూ ఇంజనీ రింగ్ కళాశాల మహిళా హాస్టల్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మం మ్మత్తులను పరిశీలించారు. భవనం లోపలికి చొచ్చుకుపోతున్న వృక్షాలకు ప్రూనింగ్ పనులు చేస్తున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్ర మంలో ఏయూ బ్యూటిఫికేషన్, శానిటేషన్ డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్ పాల్గొన్నారు.

# 11వ పీఆర్‌సీ అమలు చేయాలి



ఏయూ న్యూస్, మే : ఆంధ్ర విశ్వవిద్యా లయంలో పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు 11వ పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు. ఈ మేరకు మే 23న రిజిస్ట్రార్ వి.కృష్ణ మోహన్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జీఓ నెం.104ను విశ్వవిద్యాల యంలో అమలు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గొలగాని అప్పా రావు, ఎస్.కె. అహ్మద్, ఆర్.నూకరాజు, ఇ.లక్ష్మ ణరావు ఇతర సభ్యులు పాల్గొ న్నారు.

## ఏయూతో వల్లూరి టెక్నాలజీస్ ఎంఓయూ

▶▶ మొదటి పేజీ తరువాయి

ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి ఆచార్య ఎస్.బాల ప్రసాద్, ఆచార్య వై.అబ్బులు, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, నీరి పూర్వ చీఫ్ సైంటిస్ట్ పి.వి చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన ఉర్దూ అకాడమి చైర్మన్

## ఉర్దూ పీజీ, డిప్లమో కోర్సులు నిర్వహించాలని సూచన

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉర్దూ పీజీ, డిప్లమో కోర్సులను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఉర్దూకోర్సులను పునరుద్ధరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వీసీ పరిశీలిస్తామన్నారు.

మదర్సాలలో ఉన్నత విద్య కోర్సులను నిర్వహించే విధంగా చేయాలని, వీటికి అవసరమైన గుర్తింపును తాము అందిస్తామని వీసీ ప్రసాద రెడ్డి తెలిపారు. ఉన్నత విద్యను అందించే కేంద్రాలుగా వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర మైనారిటీ అధ్యక్షుడు ఐ.హెచ్ ఫారూకీ, జామియా స్కూల్స్ ప్రిన్సిపాల్ ఎం.రెహమాన్, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, డీన్ ఆచార్య టి.షారోన్ రాజు,న్యాయవాది ఐ.ఎం అహ్మద్, ఆచార్య వజీర్ మహ్మద్, ఆసిఫ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఉర్దూ అకాడమి చైర్మన్‌ను వీసీ సత్కరించారు.

# పాలక మండలి సహకారంతో క్లీన్ ఏయూ

## సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తున్న డాక్టర్ యేసుపాదం విద్యార్థులకోసం ప్రశాంతమైన క్యాంపస్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విశేష సేవలు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిరుపయోగంగా ఉండి, అసాంఘిక శక్తులకు నిలయంగా మారిన తుప్పలు, డొంకలను పాలక మండలి సభ్యులు డాక్టర్ పి.యేసుపాదం, ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌లు తమ స్వంత ఖర్చులతో ప్రొక్లైనర్లు ఏర్పాటుచేసి శుభ్రం చేస్తున్నారు. ఆర్థిక సహకారం అందించడమే కాకుండా స్వయంగా పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో విశ్వవిద్యాలయంలో సమస్యాత్మక ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే భృహత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గత వారం రోజులుగా ఏండ, వానలను సైతం లెక్కచే యకుండా ఏయూ సంక్షేమాన్ని కోరుకుని వీరు చేస్తున్న నిస్వార్ధ సేవలు అభినందనీయం. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపయులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఇప్పటికే వివిధ సంస్కరణలను తీసుకువచ్చి, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సంరక్షిస్తూ, పరిరక్షించడానికి, విద్యార్థులకు మరింత ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడానికి తమవంతు సహాయంగా డాక్టర్ యేసుపాదం, ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌లు తమ స్వంత ఖర్చులతో క్యాంపస్ శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వీరు చేపట్టిన శుభ్రత కార్యక్రమాన్ని నగర ప్రజలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మద్దతు తెలుపుతూ అభినందిస్తున్నారు.






# నా అభివృద్ధికి ఏయూ కారణం



కె.వి. సుబ్బారావు,
సీనియర్ సివిల్ ఇంజనీర్

**ఏయూ న్యూస్, మే :** నేను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం ఆంధ్రాయూనివర్సిటీలో చదవడమేనని కె.వి. సుబ్బారావు తెలిపారు. ఏయూలో 1961లో మూడవ బ్యాచ్‌లో నేను సివిల్ ఇంజనీరింగ్ చదివాను. ఈ విభాగం ప్రొఫెసర్లు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జియాలజీ వంటి పాఠాలు ఎంతో క్రమ శిక్షణగా చెప్పి, మమ్మల్ని ప్రతిభా వంతులుగా తీర్చి దిద్దారు. ప్రొఫెసర్ మీనాక్షి సుందరం, ప్రొఫెసర్ మహదేవ్ వంటి నిపుణుల సారధ్యంలో చదువుకోవడం మా అదృష్టం. ఆ రోజుల్లో యూనివర్సిటీ ప్రశాంతతతో పాటు, మంచి వాతావరణం కల్పించిన ఘనత వర్సిటీ అధికారులదే. సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందిన అనంతరం అదే సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నీటి పారుదల శాఖలో బాధ్యతలు చేపట్టారు. ఎంతో ప్రతిభ ప్రదర్శించి, చీఫ్ ఇంజనీర్ స్థాయికి ఎదిగాను. శ్రీశైలం ప్రోజెక్ట్, గోదవరి బ్యారెజ్ ప్రోజెక్ట్‌లు నిర్మించేందుకు కృషి చేశాను. అలాగే నాగార్జున సాగర్ ప్రోజెక్టు సెంటర్ డిజైన ఆర్గనైజేషన్‌లో పనిచేశాను. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రోజెక్టులలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి, మంచి పేరు తెచ్చుకున్నారు. 1998లో పదవీ విరమణ చేసిన ఆయన భారీ నీటిపారుదల ప్రోజెక్టుల కన్సెల్టెన్సీ పనిలో నిమగ్నమయ్యారు. విశాఖ పట్నం పారిశ్రామిక నీటి పారుదల ప్రోజెక్టు కోసం కన్సెల్టెన్సీగా పనిచేశారు. అనంతరం నాగార్జున సాగర్ కాలువ 2002లో దెబ్బతిన్న నిర్మాణాలను పరిశీలించి నివారణ చర్యలను సూచించే నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఈ కాలువ ఆధునికీకరించేందుకు ప్రపంచ బ్యాంకుతో అంచనా వేయ డానికి కమిటీ సభ్యుడిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ తమిళనాడు డ్యామ్‌లు సేఫ్టీ పేనల్ సభ్యుడిగా పనిచేశారు. 2007 నుండి 2016 వరకూ నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పర్యవేక్షణతో పాటు, కోర్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ముళ్లై పెరియార్ డ్యామ్ స్థితిని అంచనా వేయడానికి తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల బృందంలో ఆయన సభ్యుడిగా పనిచేశారు. సమస్యలు ఉత్పన్నమైన ప్రోజెక్టులో పరిష్కార చర్యలను సూచించడానికి ఏర్పాటు చేసిన అనేకి సాంకేతిక కమిటీలలో ఆయన సభ్యుడిగా పనిచేశారు. 2014 నుండి 2019 వరకూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల సంప్రదింపుల పేనల్ సభ్యుడిగా, నీటి పారుదల ప్రోజెక్టుల అమలును పర్యవేక్షించేందుకు ఈయనను నియమించారు. ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఎక్కడైనా ప్రొజక్టులు, డ్యామ్‌లు దెబ్బ తిన్నప్పుడు సాంకేతిక నిపుణులతో ఆయన నియమించి పరిష్కరించేవారు. 2017-18 సంవత్సరాల్లో తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ మధ్య కృష్ణానది నీటి వివాదంలో ప్రోజెక్టుల సాంకేతిక సమస్యలపై వివాదాలు పరిష్కరించడంలో కె.వి.సుబ్బారావు కీలకంగా వ్యవహరించారు. అలాగే సాంకేతి సమస్యలపై పలు వార్తా పత్రికలకు సంపాదకీయం కూడా అందించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయానికి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ద్వారా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్మాణం చేపట్టిన ఉదారంగా సహకారం అందించారు.








# ఉత్సాహంగా... ఉల్లాసంగా..!



**ఘనంగా**
**విదేశీ విద్యార్థుల ఫేర్‌వెల్**
**ఉన్నత శిఖరాలు అధిరోహించండి**
**ఏయూ వీసీ ఆచార్య**
**పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**

ఏయూ న్యూస్, మే : ఆంధ్రా యూని వర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహం గా... ఉల్లాసంగా జరిగింది. ఇథియోపియన్ విద్యార్థుల ఎస్కిస్టా నృత్యం, సూడాన్ విద్యార్థుల కంబాలా, ఆఫ్రికన్ విద్యార్థుల బాపేడి, బస్తాంగా డ్యాన్స్, ఆఫ్గనిస్తాన్ అట్టన్ డ్యాన్స్‌లతో ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియం దద్దరిల్లిపోయింది. అంతకు ముదు జరిగిన సమావేశంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విశ్వ విద్యాలయం నుండి విశ్వ విఫణిలోకి అడుగిడు తున్న విదేశీ విద్యార్థులు స్వీయ సామర్థ్యాలపై నమ్మకాన్ని విడనాడకూడ దన్నారు. విజయ గాథల్ని రచించుకోవడానికి యువత సిద్ధంగా కావాలన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఏయూ విద్యను అభ్యశించడం ఎంతో గర్వకారణమన్నారు. 2025లో ఏయూ శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటుం దని, దీనికి మీరంతా హాజరు కవాలని కోరారు. ప్రపంచం లోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో ఏయూ 24వ స్థానంలో నిలిచిందన్నారు. ఏయూ లో 49 దేశాలకు చెందిన విద్యార్థులు చదువుకు కుంటున్నార న్నారు. ఏ వృత్తిని చేపట్టినా దానిలో పరిణితి, అత్యుత్తమ ప్రగతి చూపడం ఎంతో అవ సరం అన్నారు. స్టార్టప్ సంస్కృతిని ఏయూ ప్రోత్సహి స్తోందని, దీనిలో విదేశీ విద్యార్థులు సైతం పాల్గొనాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తో విదేశీ విద్యార్థులకు ఉచితంగా వ్యాక్సినేషన్ చేయడం సాధ్యపడింద న్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లా డుతూ చదువు పూర్తి చేసిన విద్యార్థు లంతా ఉన్నత స్థానాల్లో స్థిర పడాలని ఆకాంక్షించారు. ఇతరులకు స్ఫూర్తిని నింపే దిశగా నిలవాలని సూచిం చారు. రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ మాట్లాడులూ వ్యక్తి త్వాన్ని మెరుగు పరచుకుంటూ తమ జ్ఞానాన్ని నైపుణ్యాన్ని వృద్ధి చేసుకునే ప్రయత్నం చేయాల న్నారు. ఏయూ పూర్వ విద్యార్థు సంఘం సంయుక్త కార్యదర్శి డాక్టర్ కె.కుమార్ రాజా, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజ యరావు, ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్, వార్డెన్లు పాల్గొ న్నారు. ఇథియోపియా, సూడాన్, ఆఫ్రి కా దేశాలు, ఆఫ్ఘనిస్థాన్, విద్యార్థులు వారి వారి ఆచార వ్యవహా రాలు ఉట్టి పడేలా వస్త్రధారణతో చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.











## ఆంధ్ర యూనివర్సిటీలో

# ఖాళీ స్థలాల ప్రక్షాళన

**● 40 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఏయూ భూమి ● సిటీ మధ్యలో ఉన్న ఏయూ భూమిలో పెరిగి పోయిన దట్టమైన పొదలు ● ఆక్రమణలకు గురవుతున్న ఏయూ భూములు ● ఆకతాయిలకు ట్రాన్స్ జెండర్లకు నిలయంగా మారిన వైనం ● దాతల సహాయంతో 8 రోజుల్లో 6 జేసీబీ యంత్రాలతో 72 ఎకరాల అభివృద్ధి ● నియంత్రణలోకి వచ్చిన రూ.3, 500 కోట్ల భూమి ● చుట్టుపక్కల అపార్ట్ మెంట్ కుటుంబీకుల హర్షం ● ఏయూ భూమి ఒక సెంట్ కూడా పరుల పాలు కానివ్వం ● ప్రహరీ నిర్మాణం, వాకర్స్ ట్రాక్ అభివృద్ధి ● ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. ప్రసాదరెడ్డి**





**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఖాళీ స్థలాల సంరక్షణ మహాయజ్ఞం కొనసాగుతోంది. గత ఎనిమిది రోజులుగా 6 జేసీబీలతో సుమారు 72 ఎకరాల భూమిని అభివృద్ధి చేశారు. ఈ దిశగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, తన సహచర అధికారులతో అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. అసాంఘిక శక్తులకు, ఆకతాయిలకు హిజ్రాలకు ఆలవాలంగా నిలిచిన ఈ ప్రాంతంలోఅభివృద్ధి చర్యలు చేపట్టడంతో చుట్టుపక్కల ఎపార్ట్‌మెంట్లలో నివశించే వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్దిల పాలెం గేట్ నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలకు మార్గంలో ఎడమ వైపున సుమారు 72 ఎకరాల విస్తీర్ణంగా భారీగా ముళ్ల పొదలు, కలుపు మెక్కలు పెరిగిపోయాయి. ఈ ప్రదేశంలో రాత్రి 7 గంటల తరువాత అసాంఘిక శక్తులు తిష్ట వేస్తున్నాయి. ఇటుగా వెళ్లేందుకు స్థానికులు, హాస్టల్ విద్యార్థులు బయాందోళనలకు గురవుతు న్నారు. ఈ ప్రాంతం చాలా మంది ఆక్రమణ దారుల ఆదీనంలో కూడ ఉంది.

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని గత ఏడాదిగా వీసీ ప్రసాదరెడ్డి నిశితంగా నిఘా ఉంచారు. ఇక్కడ జరుగుతుతున్న సంఘటనలపై ప్రభుత్వంతో చర్చించారు. ఈ సమస్యలు పరిష్కరించేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. సెలవు సమయాన్ని సద్వినియోగం చేసుకొని డాక్టర్ ఏసుపాదం ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్, ఆచార్య షారోన్ రాజు, ఆచార్య పాల్ ఇతర సభ్యుల బృందంతో కలిసి 6 జేసీబీలు, ట్రక్కులతో భూమిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఆక్రమణలను గుర్తించి, వన్‌స్టాప్ పరిష్కారాన్ని అందించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను తొలగించే సమయంలో కొన్ని అసాంఘిక శక్తులు, అల్లరి మూకలు దాడి చేశారు. ఈ దాడిని ఎదుర్కొని పనులు కొనసాగించారు. ఈ పనులపై పోలీసు కుటుంబాలు, వాకర్లు, పరిశరాలలో నివశించే ప్రజలు, పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భూమికి ఇన్నర్ రింగ్ రోడ్డు, కాంపౌండ్ వాల్, వాకర్స్ ట్రాక్ నిర్మించేందుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు.

### పక్కనే లేడీస్ హాస్టల్....

మైదానినికి ఆనుకొని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల హాస్టల్ ఉంది. సాయంత్రం వేళల్లో మద్దిలపాలెం కూడ లికి వెళ్లాలని భావించే విద్యార్థినులకు ఈ మార్గం నరకాన్ని చూపుతుంది. చీకటి పడిన తరువాత ఇక్కడ వ్యసనపరుల చేష్టలకు వీరు భయకంపితులయ్యేవారు. ఈ నేపథ్యంలో ఏయూ అధికారులకు విద్యార్థినులు మొర పెట్టుకున్నారు. దీర్ఘ కాలంగా ఉన్న ఈ సమస్యకు శాస్వత పరిష్కారం చూపాలని ఏయూ అధికారులు భావించారు. ఎంతో సాహసోపేత నిర్ణయాన్ని తీసుకుని అమలు జరపడానికి సిద్ధమ య్యారు.

### ఆరంభం నుంచి విస్మయపరిచే వాస్తవాలు.....

ఇంజనీరింగ్ కళాశాల బాలుర హాస్టల్ కార్యాలయం పక్క నుంచి ప్రక్షాళన పనులను ప్రారం భించారు. రహదారిని అనుకుని ఉన్న ఈ మైదానంలోపల చెట్ల మధ్య ఏముం టుందో అని పరిశీలించే ప్రయత్నం సిబ్బంది చేశారు. లోపలకి అడుగు పెట్టిన సిబ్బందికి విస్తుగొలిపే వాస్త వాలు దర్శనమిచ్చాయి. రాత్రివేళల్లో అసాంఘిక శక్తులు దీనిని ఎంత విశృంఖలంగా వినియోగించు కుంటున్నారో కళ్లకు కట్టినట్లు చూసారు. దట్టమైన పొదల మధ్యలో వారు విశ్రమించడానికి, విశ్రాంతి తీసుకోవడానికి, పార్టీలు చేసు కోవడానికి వీలుగా 20 వరకు ప్రాంతాలను ఏర్పాటు చేసుకున్నారు. అంతర్గతంగా రహదారులను సైతం వీరు సిద్ధం చేసుకున్నారు.

### ప్రక్షాళణ షురూ....

ఏయూలో చేపడుతున్న ఈ ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 8 రోజుల్లో 6 జేసీబీలతో 72 ఎకరాలు భూమి అభివృద్ధి చేశారు. ఈ భూమి విలువ రూ.3,500కోట్లు ఉంటుంది. ఏయూలో ఖాళీ స్థలాలు మొత్తం అభివృద్ధి చేసి భావితరాల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దు తామని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తెలిపారు.






## వి సాల్వ్ ఎ యూత్ క్లబ్ పోస్టర్ ఆవిష్కరణ




**ఏయూ న్యూస్, మే :** ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో వి సాల్వ్ ఎ యూత్ క్లబ్ పోస్టర్ ను ఆంధ్రాయూనివర్శిటి రెక్టార్ ఆచార్య కె. సమత మే 24న ఆవిష్కరించారు. వివిధ సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం పౌర హక్కుల మరియు విధులకు సంబంధించి అవగాహన తీసుకురావడం అని క్లబ్ అధ్యక్షురాలు రాజేశ్వరి తెలిపారు.

క్లబ్ మెంటర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రీజినల్ డైరెక్టర్ బెరేందర్ సింగ్ పర్వాల్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

### ఐపిఆర్, మూక్స్ కోర్సు

## తప్పనిసరిగా హాజరు కావాలి




**ఏయూ న్యూస్, మే :** యూజిసి నూతన విద్యా విధానం 2020 లో భాగంగా పి.జి విద్యార్థులు మూడవ సెమిస్టర్, నాల్గవ సెమిస్టర్ పిజి విద్యార్థఉలు తప్పని సరిగా ఐపిఆర్ కోర్సు, మూక్స్ కోర్సు చేయాలని పూర్తి చేస్తేనే పిజి ఉత్తీర్ణత సర్టిఫికేట్ వస్తుందని మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగం ఎంపిఇడి విద్యార్థులకు ఆయన బోధన చేసారు. ఏ పాఠ్యాంశంలోనైనా పిజి చేసిన విద్యార్థులు ఈ రెండు కోర్సులు తప్పనిసరిగా చేయాలన్నారు. మూక్స్ కోర్సుకు 50 మార్కులు, ఐపిఆర్ కోర్సుకు 50 మార్కులు ఉంటాయని, ఈ కోర్సు ఆన్‌లైన్‌లోఉంటుందన్నారు. ముందుగా ఈ కోర్సులో చేరేందుకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంద్నారు. అన్ని యూనివర్శిటిల్లో చేసిన పిజి విద్యార్థులు యుజిసి నియమ నిబంధనలు ప్రకారం పాటించాల్సి ఉంటుందన్నారు. మాసెల్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎ. పల్లవి, విభాగం పరిశోధకులు, ఎంపిఇడి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తున్నాం

### ఆన్‌లైన్ కోర్సులను న్విహించే దిశగా పనిచేయాలి
### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి. డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం టిసిఎస్ సంస్థ అకడమిక్ ఇంటర్‌ఫేస్ ప్రోగ్రాం జిఎం చంద్ర కోడూరుతో కూడిన బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పనిచేసే ప్రత్యేకమైన కోర్సులను నిపుణులతో బోధించాలని ఆహ్వానించారు. బిటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. ఐటి రంగంలో కలసి పనిచేయాలని టిసిఎస్ సంస్థ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. టిసిఎస్ జిఎం చంద్ర కోడూరు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు ఏయూకు వస్తారని, వీకిరి అత్యధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. వీరికి తగిన మార్గదర్శకం అందిస్తే మెరుగైన ఫలితాలను సాధిస్తారన్నారు. క్రెడిట్ కోర్సులు నిర్వహించే దిశగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, టిసిఎస్ సీనియర్ కన్సల్టెంట్ సి. హెచ్ రిచర్డ్ కింగ్ తదితరులు పాల్గొన్నారు. టిసిఎస్ ప్రతినిధులను ఏయూ తరపున సత్కరించారు.

## సాంకేతిక ప్రపంచానికి యువతను సిద్ధం చేయాలి

### ఫ్యాకల్టీ డవలప్‌మెంట్‌పై శిక్షణ కార్యక్రమం ప్రారంభం
### రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వ విద్యాలయం విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక యుగానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యమండలి, ఏయూ సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను మే 26 ఉదయం ఏయూ కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఆచార్యులు నూతన సాంకేతి తకలపై విస్తృత అవగాహన, జ్ఞానాన్ని కలిగి ఉండాలని సూచించారు. తద్వారా తమ విద్యార్థులను తీర్చిదిద్దడం సులభమవుతుందన్నారు. సాధారణ ప్రజలు సైతం నేడు సాంకేతికతకను ఆకళింపు చేసుకుంటున్నారన్నారు. వీరికి అవసరమైన అన్ని సేవలు కంప్యూటర్ ఆధారితంగా అందించడం జరుగుతోందని, డేటాసైన్స్, ఆర్టిఫీషి యల్ ఇంటిలిజెన్స్ తదితర రంగాలు అత్యంత ప్రాధాన్యతలను సంతరించు కుంటున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మైక్రోసాఫ్ట్ సహాయంతో ఆధునిక సాంకేతికతలపై అధ్యాపకులను, విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం మంచి పరిణామమన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సమన్వయకర్త ఆచార్య కె.రమాసుధ మాట్లాడుతూ, మూడు రోజుల పాటు మైక్రోసాఫ్ట్ అప్‌స్కిల్లింగ్ ప్రోగ్రాం చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సహాయంతో 40 వైవిధ్యమైన కోర్సులను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులు పూజ, ఫణి, ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కుంజం నాగేశ్వర రావు, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన రెక్టార్



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మే 26ర పరిశీలించారు. ఎంవీపీ కాలనీలోని ఏయూ మహిళా హాస్టల్‌ను సందర్శించి అక్కడ పరిస్థితులు, వసతులను పరిశీలించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌళిక వసతుల కల్పన జరపాలని సూచించారు. హాస్టల్ అధి,కారులకు పలు సూచనలు చేశారు. అలాగే విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెచుకొనేందుకు కృషి చేయాలని సూచించారు.



## ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తున్నాం

### యువతను పారిశ్రామికవేత్తలుగా మలచడం లక్ష్యం
### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



**ఏయూ న్యూస్, మే:** ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు విశ్వ విద్యాలయంలో అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మే 26న తన కార్యాలయంలో కన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఏపి స్టేట్ చైర్‌పర్సన్ డాక్టర్ గీతా రెడ్డితో సమా వేశమ య్యారు. ఈ సందర్భంగా ఏయూలో ఏర్పాటవుతున్న ఇంక్యు బేషన్ సెంటర్ ప్రగతిని వివరించారు. యువతను పారిశ్రామిక వేత్త లుగా మలచడం లక్ష్యంగా ఏయూ పనిచేస్తోందని వివరించారు. ఈ దిశగా విభిన్న సంస్థలు, పరిశ్రమలతో కలసి పనిచేస్తామన్నారు. సిఐఎంఎస్ఎంఇ ఏపి చైర్‌పర్సన్ డాక్టర్ గీతా రెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఇంకుబే షన్ ఏర్పాటు, అభివృద్ధికి తాము సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రయాణంలో ఏయూకు అవసరమైన తోడ్పాటును అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ లుక్స్
MAY 22 to 28 2022

# కోనసీమ జిల్లాకు డాక్టర్ అంబేద్కర్ పేరు పెట్టడం సముచితం

## స్వాగతించిన మేధావులు, ఆచార్యులు : ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం

**ఏయూ న్యూస్, మే :** కోనసీమ జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం సముచితమని ఆంధ్రవిశ్వవిద్యా లయం ఆచార్యులు, మేధావులు అన్నారు. శనివారం ఉదయం ఏయూలోని టిఎల్ఎన్ సభామందిరం వేదికగా 'కోనసీమ జిల్లాకి డాక్టర్ బి.ఆర్ అంబేదర్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం అన్ని వర్గాలకి హర్షదాయకం ఆమోద యోగ్యం' అంశంపై మేధావుల చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ జర్నలిజం విభాగ ఆచార్యులు డాక్టర్ చల్లా రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రతీ భారతీయుడి గౌర`వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అటువంటి ప్రపంచ మేధావికి ఎంత చేసినా తక్కువేన న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు పెట్టాలనే ప్రభుత్వ నిర్ణయం అమోఘమన్నారు. దేశ ప్రజలందరికీ పవిత్రగ్రంథంగా నిలచే రాజ్యాంగాన్ని ఇచ్చిన అంబే ద్కర్‌కు మనం ఎంత చేసినా తక్కువేనన్నారు.

విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ జాతీయ నాయకులు సైతం ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలపై స్పందించాల్సి ఉందన్నారు. గూగుల్ జరిపిన సర్వేలో గ్రేటెస్ట్ ఇండియన్‌గా అంబేద్కర్ ను ప్రజలు ఎన్ను కున్నా రన్నారని గుర్తుచేశారు. కొంతమంది పరిణితిలేని




ఆలోచనలతో, చేసే చేష్టలను ప్రజలంతా జాగ్ర త్తగా పరిశీలిస్తు న్నారన్నారు. న్యాయ కళాశాల విశ్రాం త ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు మాట్లాడు తూ రాజకీ యాలకు అతీతమైన వ్యక్తి అంబేద్కర్ అని, కొలంబి యా వర్సిటీ గ్రంధాల యంలో అంబే ద్కర్ కార్నర్ ఉందన్నారు. అంబేద్కర్ని గౌర వించడం మన ల్ని మనం గౌర వించుకోవడ మేన న్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరా మూర్తి మాట్లాడుతూ అమలాపురం సంఘటన చూస్తుం టే అంబేద్క ర్‌పై సమగ్ర అవగాహన లేనివారు, ప్రభుత్వ నిర్ణయాన్ని చూసి ఓర్వలేని వారు చేసిన చర్యలు గా ఇవి దర్శన మిస్తున్నా య న్నారు. హంగేరీ దేశం లో అంబేద్కర్ సెంటర్ ఉందన్నారు. దేశంలో 20కిపైగా విశ్వ విద్యా లయాల కు అంబేద్కర్ పేరుపెట్టా రన్నా రు.అం తర్జాతీయ భాషల విభాగం డైరెక్టర్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ మన దేశానికే గొప్పవ్యక్తిగా నిలచి న అంబేద్కర్‌ను మనం గౌర వించడం ఎంతో అవసరమన్నారు. కోనసీమ ప్రాంతం మరెం దరో అంబేద్కర్‌లను తయారు చేసి దేశానికి అందించాలన్నారు. ఉత్తరాంధ్ర కాపు సంఘం అద్యక్షులు పి.రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడు తూ మంచిని కాంక్షించి, నవ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును కోనసీమకు పెట్టడం హర్షదాయక మన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మంచి నిర్ణయం తీసుకు న్నారన్నారు. దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు మాట్లాడుతూ ఏకాభిప్రా యంతో అంబేద్కర్ పేరుపెట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని కొందరు వ్యతిరేకించడం ఆస్తులను తగులబెట్టడం సరికాదన్నారు. క్రీడా విభాగాధిపతి డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రగతి చోదకశక్తిగా నిలచే అంబేద్కర్ పేరును వ్యతిరేకిండం శోచనీయమ న్నారు. అంబేద్కర్ పేరు పెడితే కోనసీమకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందన్నారు. విజెఎఫ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడు తూ భారత రాజ్యాం గం అనేక దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని, అటువంటి అంబేద్కర్ పేరును కోనసీమకు పెట్టడాన్ని వ్యతిరేకించడం విచారకరమన్నారు. క్రీడా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఆచా ర్యులు దిశానిర్ధేశం చేసే దిశగా ఈ సమావేశం నిర్వహించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచా ర్య కె.సమత, ప్రిన్సి పాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారా యణ, టి.షారోన్ రాజు, ఎన్.ఏ. డి పాల్, డాక్టర్ జి.రవికుమార్ పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, నగరవాసులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం హాస్టళ్లకు చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఎన్. విజయమోహన్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ హాస్టళ్లకు చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఎన్.విజయ మోహన్ నియమిస్తూ, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య విజయమోహన్, ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్‌గానూ, ఏయూ వ్యాయామ విద్యా విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గాను, ఏయూ స్టూడెంట్ అఫైర్స్ డీన్‌గా ను బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఏయూ ఐపీఆర్‌ను సందర్శించిన ఐఐటీ ఖర్గపూర్ ప్రతినిధులు

**ఏయూ న్యూస్, మే :** ఐపీ ఎడ్యుకేషన్ రీసెర్చ్ రంగాల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఐటీ ఖర్గపూర్ సంయుక్తంగా పనిచేస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డ. ప్రసాదరెడ్డి తెలిపారు. మే 28 ఉదయం ఐఐటీ ఖర్గపూర్‌నకు చెందిన ఆచార్య గౌరి దుర్గటి బృందం ఏయూ ఐపీఆర్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. మేధోహక్కుల బోధన, పరిశోధనలో సంయుక్తంగా కలసి పని చేస్తూ అవకాశాలు సొంతం చేసుకోవాలని చర్చించారు.



స్వయం కార్యక్రమంలో భాగంగా ఐపీఆర్‌లో పలు అంశాలను రికార్డు చేయనున్నారు. ఐపీఆర్ రంగంలో ఏయూ చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఏఐసీటీఈ స్వయం బృందాన్ని ఏయూకు పంపి పలు అంవాలను రికార్డింగ్ చేయాలని కోరింది. ఆన్‌లైన్ విధానంలో ఐపీఆర్ కోర్సులను అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐపీఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం పాల్గొన్నారు.

## కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రథమ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్ అండ్ కామర్స్ వివిధ విభాగాల్లో పి. ప్రథమ సంవత్సరం, ప్రథమ సెమిస్టర్ పరీక్షలటు మే 28న ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు జరిగే తీరును ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్ పరిశీలించారు. ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్‌లో మే 28 ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకూ జరిగిన ఎపీఈడీ ప్రథమ సంవత్సరం పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి కూడా ఉన్నారు.



## స్టేట్ బ్యాడ్మింటన్ సెక్రటరీ శ్రీనివాస్‌కు ఘన సత్కారం



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెన్ విభాగాన్ని స్టేట్ బ్యాడ్మింటన్ సెక్రటరీ జె. శ్రీనివాస్ మే 27న సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆచార్య ఎన్. విజయమోహన్ శ్రీని వాస్‌ను శాలువా, జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిఎసఎడీ రమణ, డాక్టర్ వాసుదేవరాజు క్రికెటర్ పి. శ్యామ్ పాల్గొన్నారు.




# ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంయుక్తంగానే మే




## మూడు రోజుల ఫాకల్టీ డవలెప్‌మెంట్ ప్రొగ్రాంలో కో ఆర్డినేటర్ ఆచార్య కె. రమాసుథ

**ఏయూ న్యూస్, మే:** మే 26 నుండి 28 వంకూ డిపార్ట్ మెంట్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యం లో ఫాకల్టీ డవలప్‌మెంట్ ప్రొగ్రామం, సిరీస్ ఇన్ మైక్రో సాఫ్ట్ అప్ స్కిల్లింగ్ ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కోఆర్డినేటర్ ఆచార్య కె. రమాసుథ మాట్లాడుతూ సాంకేతిక యుగానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్నారు. నేడు డాటా సైన్స్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ తదితర రంగాలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు సాంకేతిక యుగానికి అనుగుణంగా వారి నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మైక్రో సాఫ్ట్ సహకారంతో 40 రకాల కోర్సులు నిర్వహిస్తుందన్నారు. ఏయూ ఫాకల్టీ డవలప్ మెంట్ సమన్వయకర్తగా వ్యవహరించారు. నిరంతర ప్రతిభతోనే విద్యార్థుల మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత సమాజం సాంకేతికమైన మార్పులతో మనుగడ సాధిస్తుందని పేర్కొన్నారు. డాటా సౌన్స్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ తదితర నైపుణ్యాలు ప్రాముఖ్యత కలిగి ఉన్నాయన్నారు. సాంకేతిక విశ్వంలో సేవలన్నీ కంప్యూటర్ ఆధారితంగా ఉన్నాయన్నారు. ఈ ఫాకల్టీ డవలప్‌మెంట్ ప్రొగ్రాంలో వంద మదికి శిక్షణ ఇచ్చేందుకు పరిమితం చేశామన్నారు. మైక్రో సాఫ్ట్ అజూర్, ఫండమెంటల్స్‌లో మైక్రో సాఫ్ట్ సెక్యూరిటీ ఫండమెంటల్స్, కంప్లైంట్స్, ఐడెంటిటీ ఫండమెంటల్స్‌లో శిక్షణ ఇస్తామన్నారు.




కార్యక్రమంలో సైన్స్ విభాగం అధిపతి ఆచార్య కె. నాగేశ్వ రరావు, మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతి నిధులు పూజ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# నాక్ గ్రేడింగ్‌కు సీనియర్ ప్రొఫెసర్ల సహకారం అవసరం



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్ర విశ్వ విద్యాలయం నాక్ కమిటీ వచ్చే ఏడాది 2023లో రానున్న నేపథ్యంలో ఆచార్యుల కొరత తీర్చేందుకు పదవీ విరమణ చేసిన సీనీయర్ ప్రొఫెసర్లను హానరరీ ప్రొఫె సర్లుగా నియమించడం స్వాగతించాల్సిన అవసరం ఉందని ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుండి ఆచార్యులు పోస్టులు భర్తీ లేనందున విభాగాల్లో ఆచార్యుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో పదవీ విరమణ చేసిన ఆచార్యులను మరళా హానరరీ విధానంలో తీసుకోవడం వలన విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తుందన్నారు. అలాగే పరిశోధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. సీనియర్ అద్యాపకులకు రీసర్చ్‌పై మంచి పట్టు ఉంటుందని విద్యార్థులకు పరిశోధకులకు మంచి జ్ఞానం అందించగలరని అన్నారు. 40 ఏళ్లుగా అద్యాపక వృత్తిలో ఉన్న వీరు వర్సిటీకి ఎంతో ఉపయోగపడతారని పేర్కొన్నారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి హానరరీ ప్రొఫెసర్లుగా నియమించినప్పటికీ ఆ విభాగం హెడ్ ప్రిన్సిపాల్ ప్రతిపాదిన మేరకే ఎగ్జిక్యూటివ్ కమిటీలో పెట్టి అందరి ఆమోదంతో నియమిస్తున్నారని అది హానరరీ (ఎటువంటి జీత బత్యాలు లేని) ఆచార్యులుగా నియమిస్తున్నారన్నారు. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్య అందిస్తూ యూనివర్సిటీ సమ్యలు పరిష్కరించడంలో సీనియర్ ఆచార్యుల సేవలు అవసరమని తెలిపారు.

**-ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్**



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సీనియర్ ఆచార్యులు పదవీ విరమణ చేసిన తరువాత హానరరీ ప్రొఫెసర్లుగా నియామకాన్ని హర్షించదగ్గ విషయమని ఏయూ స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అన్నారు. త్వరలో యూనివర్సిటీ నాక్ కమిటీ రానుందని, విభాగాల్లో ఆచార్యులు పూర్తి స్థాయిలో ఉండాలని, ఈ నేపథ్యంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డ హానరరీ ప్రొఫెసర్లుగా పలువురు క్రమశిక్షణ కలిగిన రిటైర్డ్ ప్రొఫెసర్లను నియమించడం హర్షనీయమన్నారు.

**-ఆచార్య ఎన్ విజయమోహన్, ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్**



ఆంధ్ర విశ్వవిద్యాలయం నాక్ గ్రేడింగ్‌కు సీనియర్ ఆచార్యులు ఎంతో అవసరం. పదవీ విరమణ చేసిన గౌరవ ఆచార్యుల నియామకం చాలా అవసరం. ఐతే క్రమశిక్షణ, పాఠాలు, చెప్పేవారి నియామకం వర్సిటీకి ఎంతో ఉపయోగకరం. హానరరీ ప్రొఫెసర్లుగా నియామకం చేస్తున్న వారికి తరగతులు బోధనకు వచ్చేటప్పుడు ట్రాన్స్‌ఫోర్టుకు కొంత హానరోరియం కింద ఇస్తే బాగుంటుంది.

**-ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, ఏయూ పూర్వ వీసీ**



ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అభినందనీయమని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. సిద్ధయ్య అన్నారు. వంద ఎకరాలకు పైగా ఉన్న స్థలం చిత్తడితో నిండి ఉండేదని, ఈ ప్రాంతంలో అనేక అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ స్థలం యూనివర్సిటీకి ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దిన ఘనత ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే నాక్ గ్రేడంగ్‌తో పాటు ర్యాంకింగ్‌కు సీనియర్ ప్రొఫెసర్లు చాలా అవసరమని పేర్కొన్నారు.

**-డాక్టర్ వి. సిద్ధయ్య, అసోసియేట్ ప్రొఫెసర్**

# క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థులలో స్నేహభావాన్ని పెంచుతాయి





## ఏయూ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పురుషుల జట్టు ఎంపికలు ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

### వివిధ కళాశాలల నుండి హాజరైన 120 మంది క్రీడాకారులు

ఏయూ న్యూస్, మే : క్రీడలలో పాల్గొనడం వలన విద్యార్థులలో స్నేహభావాన్ని కలిగిస్తామని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. మే 27న ఏయూ వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైదానంలో ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు పురుషుల జట్టు ఎంపికకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు ఎంపికకు వివిధ కళాశాలల నుండి క్రీడాకారులు రావడంపై అభినందించారు. ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, క్రీడల్లో ప్రతిభ సాధించిన వారికి క్రీడా కోటా కింద ఉద్యోగాల్లో అవకాశాలు ఇస్తున్నారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రికెట్‌లో ఇంటర్ యూనివర్సిటీకి ఆడడం ఎంతో ప్రతిభ ఉంటేనే ఎంపిక అవుతారన్నారు. క్రీడాకారులు వారి ప్రతిభను ప్రదర్శించి, జట్టులో స్థానం సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంటర్ యూనివర్సిటీ జట్టులో వికెట్ కీపర్, బౌలర్స్(స్పిన్నర్, లెగ్ స్పిన్నర్, హాఫ్ స్పిన్నర్) బ్యాటింగ్, ఫీల్డింగ్ తదితర అంశాలలో నైపుణ్యత ప్రదర్శించిన వారిని ఎంపిక చేస్తారన్నారు. ప్రధానంగా వివిధ స్థాయిలో ఆడిన వారికి మంచి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టులో ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ షూట్, ట్రావెలింగ్ ఎలౌన్స్, భోజన ఖర్చులు సైతం అందజేస్తామని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫైన్సెస్ ఆచార్య ఎన్.విజయమోహన్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు కోచింగ్ క్యాంపు ఉంటుందని ఈ కోచింగ్ క్యాంపులో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతిభ గల కోచ్‌తో శిక్షణ ఇప్పించి వీరిని సౌత్ఇండియా యూనివర్సిటీ పోటీలకు పంపిస్తామని తెలిపారు. క్రీడాకారులను ఎంపిక చేయడానికి నలుగురు వ్యాయామ విద్య శిక్షకులతో కమిటీ వేసి, క్రీడాకారులను ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి సౌత్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో ప్రతిభ సాధించినట్లైతే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు క్వాలిఫై అవుతారని తెలిపారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ ప్రతినిధులు డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ రమణ, డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్, డాక్టర్ ఎ.పల్లవి తదితరులు పాల్గొన్నారు.












Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422